జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..
మంగళవారం
05-05-2026



WWW. DASHANEWS. COM


# మున్సిపాలిటీ అభివృద్ధికి 1.54 కోట్ల రూపాయలు బడ్జెట్ కు ఏకగ్రీవ ఆమోదం



**దశ నేరేడుచర్ల:** నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సాధారణ సమావేశంలో చైర్మన్ కొణతం వెంకట్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వివిధ అభివృద్ధి అంశాలపై చర్చించారు. సమావేశంలో మొత్తం 32 అంశాలను ప్రవేశపెట్టి, వాటన్నింటికీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఆమోదం పొందిన అంశాల అమలుకు రూ.1.54 కోట్లు (ఒక కోటి యాభై నాలుగు లక్షలు) మంజూరు చేశారు. ఈ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. పట్టణంలో మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతంపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నాచారం లో బీజేపీ శ్రేణుల సంబరాలు




**దశ ఓయూ:** మూడు రాష్ట్రాలలో అఖండ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న భారతీయ జనతా పార్టీ. అస్సాం, వెస్ట్ బెంగాల్,పాండిచేరీ రాష్ట్రాలలో విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా నాచారం డివిజన్ పరిధిలో అంగరంగ వైభవంగా బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్న నాచారం బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,మల్లెల నర్సింగ్ రావు, అనిత పద్మ రెడ్డి, బేక్కరి రవీందర్ రెడ్డి, చంద్రమౌళి,డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, ప్రకాష్,రాజిరెడ్డి, పాదం వెంకటేష్, యోగేశ్వర్ రెడ్డి, గందమల్ల గోపి, ఉదయ్ కిరణ్,అభిషేక్ గౌడ్, దయ గౌడ్, మోర నర్సింహా రెడ్డి, వేణుగోపాల్,నవీన్ గౌడ్,అమర్నాథ్, క్రాంతికుమార్,భాస్కర్,నర్సింహా రెడ్డి, కృష్ణ, శేఖర్, మంజులవాణి, పార్వతి, అరుణ, వరలక్ష్మి మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా రైతు వారోత్సవ వేడుకలు



**దశ, నేరేడుచర్ల:** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక లో భాగంగా తేదీ 04 వ తేదీన రోజున రైతు వారోత్సవం కార్యక్రమం ను నేరేడుచర్ల మండలంలో చిల్లేపల్లి, కల్లూరు, నేరేడుచర్ల, దిర్శించర్ల రైతు వేదిక కార్యాలయలలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగం పంట రుణాలు, వ్యవసాయ యాంత్రీకరణ. మట్టి నమూనా ఎలా చేయాలో తదితర అంశాలపై రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఇదివరకే మట్టి నమూనా తీసిన రైతులకు సాయిల్ హెల్త్ కార్డు ని ఇవ్వడం కూడా జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, మండల వ్యవసాయ అధికారి అన్వేష్, నిర్మల, పి. సంధ్య, డి. సంధ్య, దిర్శించర్ల గ్రామ సర్పంచి, జానులదిన్నె గ్రామ సర్పంచి, ఉప సర్పంచ్, చిల్లెపల్లి గ్రామ సర్పంచి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, వార్డు మెంబర్లు, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పిర్యాదుల పై అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి

❖ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి గ్రీవిన్స్ లకు కూడ అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తు లను పరిష్కరించాలని తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబందించి 53 దరఖాస్తులు, డిఆర్డిఏ 7, డిపిఓ 5, డిఎం అండ్ హెచ్ ఓ 4 మిగిలిన 36 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 105 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిపిఓ యాదగిరి, డిఎంహెచ్వో పి వెంకటరమణ, సంక్షేమ అధికారులు శంకర్, నరసింహారావు, దయానంద రాని, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు.

# నేరేడుచర్లలో బీజేపీ శ్రేణుల సంబరాలు



**దశ నేరేడుచర్ల:** ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో భాగంగా మూడు రాష్ట్రాల్లో బిజెపి పార్టీ అధికారం సాధించిన సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద పార్టీ కార్యకర్తలు బాణసంచా పేల్చి,ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ...ఐదు రాష్ట్రాల ఫలితాలు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి పెరుగుతున్న ప్రజాభిమానానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రధాని నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. దేశాభివృద్ధి దిశగా తీసుకుంటున్న నిర్ణయాలు,పారదర్శక పాలన, మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అంశాలపై ప్రజలు విశ్వాసం ఉంచారని అన్నారు.అలాగే రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ విజయాలు రాబోయే కాలంలో మరింత బలమైన పాలనకు మార్గదర్శకంగా నిలుస్తాయని, పార్టీ మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో ముందుకు సాగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కాలం నాగయ్య, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు తాళ్ల నరేందర్ రెడ్డి, సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు మెట్టు శ్రీనివాసరెడ్డి, ఉరిమల్ల రామ్మూర్తి, మెట్టు మధుసూదన్ రెడ్డి, గంధం శావయ్య, కడారి ఎల్లయ్య, కాంపల్లి నారాయణరెడ్డి, తాటికొండ పరమేశ్వర్ రెడ్డి, వెన్న సురేష్, ఉమ్మడి శ్రీనివాస్ రెడ్డి, బుస్సా విమల, చేపూరి కృష్ణవేణి, దేవిరెడ్డి నాగిరెడ్డి, కొప్పు లక్ష్మీనారాయణ,రూపావత్ వెంకటేష్, , కోటేశ్వరరావు , కాట కృష్ణారెడ్డి మరియు బిజెపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# డబ్బుల కోసం భార్యను పొడిచి చంపిన భర్త

**దశ, అబ్దుల్లాపూర్ మెట్ :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో దారుణం జరిగింది. ఆర్థిక గొడవలతో ఓ వ్యక్తి తన భార్యను కత్తితో పొడిచి హత్య చేశాడు. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం చోలవీడు గ్రామానికి చెందిన లింగం రవి కుమార్ (47), అతని భార్య మహేశ్వరి (40), కుమారుడు క్రాంతి కుమార్‌తో కలిసి మూడు నెలల క్రితం బతుకుదెరువు కోసం అబ్దుల్లాపూర్‌మెట్‌కు వలస వచ్చారు. అక్కడ స్థానిక 'ఆస్ట్రో మండి' హోటల్‌లో కార్మికులుగా పని చేస్తూ అక్కడే నివసించేవారు. అయితే 10 రోజుల క్రితం హోటల్ యాజమాన్యం వారిని పనిలో నుండి తొలగించింది. అప్పటి నుండి ఆర్థిక ఇబ్బందుల వల్ల భార్యాభర్తల మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. గత నెల 29న ఉదయం భర్త రవి కుమార్ భార్య మహేశ్వరిని డబ్బులు అడగగా, ఆమె నిరాకరించింది. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన రవి కుమార్ ఆమెను బూతులు తిడుతూ, కత్తితో ఛాతీ భాగంలో బలంగా పొడిచాడు. తీవ్ర గాయాలైన ఆమెను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మే 3వ తేదీన మృతి చెందింది. కుమారుడు క్రాంతి కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేశారు.



# తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ప్రజా క్షేత్రంలోకి 'కొత్త స్వరం'

❖ *ఈనెల 8న రంగారెడ్డి-పాలమూరు ఎత్తిపోతల పథకంపై భారీ ఆందోళనకు పిలుపు*

**దశ, రంగారెడ్డి :** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగా రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధినేత్రి కవిత ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మరియు ప్రజా సమస్యలపై చర్చించారు. రంగారెడ్డి జిల్లాలో పార్టీని గ్రామ స్థాయి నుండి పటిష్టం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. "కొత్త తరం కోసం.. కొత్త స్వరం" అనే నినాదంతో యువతను, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ తెలంగాణ రక్షణ సేన ఆశయాలను ఇంటింటికీ తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారు పునరుద్ఘాటించారు. జిల్లా ప్రజల ప్రయోజనాలను కాపాడటంలో రాజీ పడే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా, రంగారెడ్డి పాలమూరు ఎత్తిపోతల పథకం విషయంలో జరుగుతున్న జాప్యంపై, రైతాంగ ప్రయోజనాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ ఈనెల 8వ తేదీన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని కవిత దిశానిర్దేశం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమానికి జిల్లాలోని పార్టీ శ్రేణులు, రైతులు, మరియు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రైతన్నల ఉసురు తీస్తున్న కాంగ్రెస్ సర్కార్ : జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

❖ *ధాన్యం కొనుగోళ్లు చేపట్టకుంటే ప్రభుత్వంపై తిరుగబడతాం*

❖ *రైతు గౌరయ్య కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్*



**దశ, రంగారెడ్డి :** అన్నదాతకు అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నల ఉసురు తీస్తున్నదని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయపోల్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మరణించిన రైతు మంగలి గౌరయ్య చావుకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని , ఆయన కుటుంబానికి 25 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎర్రటి ఎండాకాలంలో తేమశాతం పేరిట రైతులను రోజుల తరబడి కొనుగోలు కేంద్రాలవద్ద పడిగాపులు గాయించడం సిగ్గుచేటని విమర్శించారు. యాసంగి వరికోతలు పూర్తికావస్తున్నా ధాన్యం కొనుగోళ్లు ఇంకా మొదలు కాలేదని అన్నారు. స్వయంగా స్థానిక ఎమ్మెల్యే వారం రోజుల క్రితం ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లో నేటికీ కనీసం ఒక్క గింజ ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయలేదని చెప్పారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 15 కొనుగోలు కేంద్రాల్లో సుమారుగా 70 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయవలసి ఉండగా కనీసం రెండు వేల క్వింటాళ్లు కూడా నేటికి కొనుగోలు చేయలేదని అన్నారు. రైతులు తాము పండించిన పంటలను దళారులకు అమ్ముకున్నాకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరిచే పరిస్థితి కనిపిస్తోందని చెప్పారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయకుండా , వారికి బోనస్ డబ్బులు కూడా ఇవ్వకుండా మోసం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోందని అయన మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తడిచిన ధాన్యాన్ని కూడా రైతుల నుంచి కొనుగోలు చేసామని ఆయన తెలిపారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఊరూరా కొనుగోలు కేంద్రాలు పెట్టి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసామని గుర్తు చేశారు. 70 వేల మంది రైతుల ఖాతాల్లో 11 విడతల్లో నేరుగా 73 వేల కోట్ల రైతుబంధు నిధులు జమ చేశామని చెప్పారు. నాణ్యమైన 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చామని , ఎరువుల విత్తనాలు సకాలంలో రైతులకు అందించామని వివరించారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ , కోళ్ల పరిశ్రమ , గొర్రెల పెంపకం , చేపల పెంపకం , హార్టికల్చర్ , సెరీకల్చర్ , ఫ్లోరీకల్చర్ తదితర రంగాలలో సమృద్ధిగా అభివృద్ధి సాధించామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో తిరిగి రైతులకు కష్టాలు వచ్చాయని , అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఖర్మానికి కాంగ్రెసును తెచ్చుకున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు.

ఇకనైనా కాంగ్రెస్ పాలకులు రైతుల సమస్యలపై దృష్టి సారించాలని లేదంటే రైతులతో కలిసి ప్రభుత్వంపై తిరగబడతామని ఆయన హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తగిన వసతులు కల్పించాలని , వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య , మాజీ వైస్ చైర్మన్ కల్వకోలు రవీందర్ రెడ్డి , దండేటికార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిజిపి సివి ఆనంద్ ని కలిసిన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి



**దశ ఓయూ:** తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ ను ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ...రాష్ట్ర పోలీసు శాఖను సమర్థవంతంగా ముందుకు నడిపించాలని, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ సహకారం కీలకమని పేర్కొన్నారు. క్యాంపస్‌లలో శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో పోలీసుల పాత్ర కీలకమని అన్నారు. నూతన డీజీపీ సీవీ ఆనంద్ నాయకత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బరిగెల రాజు, మోతే ప్రవీణ్, కిషోర్, శ్రీధర్, చరణ్, రాజేందర్, రాము, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార నిర్వహణకు పటిష్ట రక్షణ ఏర్పాటు చేసుకోవాలి

❖ సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్



**దశ సూర్యాపేట ప్రతినిధి :** వ్యాపార నిర్వహణకు పటిష్ట రక్షణ ఏర్పాటు చేసుకోవాలని సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్,సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని పట్టణ గోల్డ్ షాప్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించిగోల్డ్ షాప్ యజమానులకు భద్రతా అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మన భద్రత మన రక్షణ మన చేతుల్లోనే ఉన్నదని, ఆర్థికపరమైన వ్యాపార సముదాయాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించాలని, రక్షణ చర్యలు సైతం తీసుకునేలా షాప్ యజమానులను మోటివేట్ చేయాలని జిల్లా ఎస్పీ నర్సింహా సూచించారని తెలిపారు. కరీంనగర్ పట్టణంలో పట్టపగలు బంగారం దుకాణం జరిగిన దోపిడీ ఘటనను ఈ సందర్భంగా వారికి వివరించారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

❖ *గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి*



**దశ, అబ్దుల్లాపూర్‌మెట్ :** రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన పథకాల అమలుకై రైతులకు అవగాహన కార్యక్రమాలు వారం రోజుల పాటు కొనసాగనున్నాయి. అందులో భాగంగా సోమవారం అబ్దుల్లాపూర్ మెట్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి రైతుల అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి.. ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. రైతుల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని.. అలాంటి పద్దతులు పాటించాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేసుకోవాలన్నారు. అనంతరం రైతుచే ప్రతిజ్ఞ చేయించి.. భూసార పరీక్ష చేసుకున్న రైతులకు గుర్తింపు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సీహెచ్ . భాస్కర చారి, సర్పంచులు మందుగుల విజయ శ్రీశైలం గౌడ్, కోట ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు ఏడీఏ పద్మజ, ఏడీహెచ్ అరుణ, ఎంఏవో పల్లవి, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..
మంగళవారం 05-05-2026
ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఖమ్మం వైరా | సత్తుపల్లి | పాడేరు | మధిర
భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం | ఇల్లందు | పినపాక | భద్రాచలం | అశ్వరావుపేట
WWW.DASHANEWS.COM




# ధాన్యం కొనుగోలు వెంటనే చేపట్టాలని ఆందోళన

- రైతు సమస్యలపై భగ్గుమన్న BRS, CPM
- ధాన్యం కొనుగోలు జాప్యంపై తీవ్ర ఆందోళన



**దశ, అశ్వాపురం:** అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామంలో ధాన్యం కొనుగోలు విషయంలో సోమవారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన ఆందోళన కార్యక్రమం ఉద్రిక్తత ల మధ్య సాగింది. ఈ ఆందోళనకు అధిక సంఖ్యలో రైతులు, సిపిఎం పార్టీ మద్దతునిచ్చి ఆందోళన కార్యక్రమం లో పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా భారీ రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్ళు ప్రధాన రహదారిపై ధాన్యం బస్తాలతో భీష్మించుకు కూర్చున్నారు.భానుడి భగ భగ మధ్య ఎర్రటి ఎండలో గంటకు పైగా రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, తెలంగాణా రైతు సంఘం నాయకులు బద్దం శంబిరెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు స్పష్టమైన వైఖరి ప్రకటించేదాకా ఇక్కడి నుండి లేచేది లేదని తేల్చి చెప్పారు. రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి నెల రోజులు పూర్తి కావస్తున్నా ధాన్యకొనుగోలు చెయ్యట్లేదని, రకరకాల నియమ నిబంధనలతో రైతులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. వరి కోతలు కూడా చివరి దశకు చేరుకున్నాయని పండించిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చారని, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం నిర్ణీత తేమ శాతం వచ్చినా కానీ కొనుగోలు చేయ ఉండటంతో రైతులు ధాన్యాన్ని రాశులుగా పోసి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని,ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశం లేకపోవడంతో కొనుగోలు జరగడంలేదని అన్నారు. మొండికుంట లో బిఆర్ఎస్ సీపీఎం శ్రేణులు రాస్తారోకో నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదాయించినా రైతుల నిర్ణయంలో ఎటువంటి మార్పు లేకుండా రాస్తారోకో నిర్వహించారు. సీఐ చొరవతో అశ్వాపురం వ్యవసాయ శాఖ అధికారి చటర్జీ రైతుల వద్దకు చేరుకొనగానే రైతుల్లో ఆగ్రహం రెట్టింపై కొద్దిసేపు ఉద్రిక్తత కు దారితీసింది. రైతులు . దాదాపు గంటన్నర సేపు జరిగిన ఈ కార్యక్రమం చివరికి వ్యవసాయ శాఖ అధికారి ఇచ్చిన హామీతో రైతులు ఆందోళన ను విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి,వెన్నా అశోక్ కుమార్,పాటి మన్మధ రెడ్డి,తూము కళాధర్, సిపిఎం నాయకులు పగడాల అశోక్ రెడ్డి, బొమ్మరాతి రామయ్య, సర్గం రాఘవులు,సర్పంచులు మర్రి సంధ్య, మంద్రు రామకృష్ణ,ముర్రం సమ్మయ్య, కొండ్రు సోమయ్య, లకావత్ రామారావు, కోర్సా అలివేలు, కల్లేటి నాగమణి, ఉపసర్పంచ్ లు చలమల్ల శివారెడ్డి, గాడిద మహేష్, బొల్లినేని గణేష్, చిపసుల లింగయ్య,దారపు శ్రీను,రామాచారి, సతీష్, పాటి చంద్రకళ, యానాల లావణ్య,అంబటికర్ర శ్రీను, తాటిపాముల రమేష్, కడారి వేణు, మందా హుస్సేన్ రామకృష్ణ, వీరారెడ్డి అధిక సంఖ్యలో రైతులు, బిఆర్ఎస్, సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ MLA మెచ్చా

**దశ, దమ్మపేట:** అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలం, మందలపల్లిలో శ్రీ ముత్యాలమ్మ తల్లినీ అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ MLA, BRS పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రకాశ్ నగర్ కాలనీలో నామ సత్యనారాయణ ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై సర్జరీ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోని పరామర్శించి త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు, మాజీ MPTC దేవరపల్లి అజయ్ కుమార్, దారా యుగంధర్, బుడే, కాసిని శ్రీను, రూపా రాంబాబు, అబ్దుల్ జిన్నా, మద్దెల పుల్లారావు, వెలుగోటి మహేష్, దండాబత్తుల కాంతారావు, గుడిపూడి రవి, కోళ్ళ శేఖర్, చెన్నారావు, మోరంపూడి జయ, పానుగంటి శ్రీను, ఈడ సత్యనారాయణ, కొండపల్లి కృష్ణమూర్తి, బొడుగు అంజయ్య, లంకా గాంధీ తదితరులు ఉన్నారు.


# భద్రాచలంలో బీజేపీ విజయోత్సవ ర్యాలీ



**దశ, భద్రాచలం:** దేశవ్యాప్తంగా బీజేపీ సాధించిన విజయాలను పురస్కరించుకొని భద్రాచలంలో పార్టీ శ్రేణులు ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు. పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ సెంటర్ వద్ద పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మారావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగిన తాజా అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గణనీయ విజయాలు సాధించి తన ప్రభావాన్ని మరింత విస్తరించుకుందని తెలిపారు. అస్సాంలో అధికారాన్ని నిలబెట్టుకోవడం, పశ్చిమ బెంగాల్‌లో బలమైన ఆధిక్యం సాధించడం, పుదుచ్చేరిలో ఎన్డీఏ కూటమి విజయ దిశగా సాగడం ఇవి ప్రజలు నరేంద్ర మోదీ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చడంలో విఫలమైందని, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదని విమర్శించారు. రైతులు, యువత, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి స్పష్టమైన దిశ లేదని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అదే బీజేపీకి అనుకూల వాతావరణాన్ని తీసుకొస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా బీజేపీ బలపడుతున్న ఈ జోరు త్వరలో తెలంగాణలో కూడా ప్రతిఫలిస్తుందని తదుపరి ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంజా సంతోష్, నిడదవోలు నాగబాబు, ములిశెట్టి రాంమోహన్ రావు, బోడ సత్యనారాయణ, చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల చంద్రశేఖర్, ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, అల్లాడి వెంకట సుబ్బయ్య, ఆవుల సుబ్బారావు, ములిశెట్టి నిఖిల్, అన్నెం సాయి లక్ష్మణ్, పాండు రంగాచారి, భట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గోడు పట్టని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

- BRS పార్టీ రాష్ట్ర నాయకురాలు, మాజీ ZPTC సున్నం నాగమణి, మండల BRS పార్టీ మాజీ అధ్యక్షులు మోరంపూడి అప్పారావు



**దశ, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో BRS పార్టీ నాయకులు శనగపాటి సీతారాములు ఇంటి వద్ద సోమవారం విలేకరుల సమావేశంలో సున్నం నాగమణి,మోరంపూడి అప్పారావులు మాట్లాడుతూ పండిన పంటను కొనుగోలు చేయలేక రాష్ట్ర ప్రభుత్వం చేతులేత్తేసిందని అన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఈ దగాకోరు కాంగ్రెస్, రెండున్నర ఏండ్లు గడిచిన ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసానికి నిరసనగా ఈనెల 6న వరంగల్ వేదిక గా BRS పార్టీ ఆధ్వర్యంలో రైతు సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని పార్టీ నాయకులను, రైతులను కోరారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోలేక వర్షాల బారి నుండి కాపాడుకోలేక ఎన్నో అవస్థలు పడుతున్నారు. మండే ఎండలు 40 డిగ్రీల ఉష్ణోగ్రత వేడిని తట్టుకోలేక కొంతమంది రైతులు ప్రైవేటు వ్యాపారస్తులకు క్వింటాలకు 500 రూపాయలు నష్టానికి తెగ నమ్ముకుంటున్నారు. ఇప్పటివరకు కొన్ని కొనుగోలు కేంద్రాల నుండి కనీసం ఒక లారీ కూడా కాంటాలు జరగలేదు. ఇప్పటికీ ములకలపల్లి మండలం నుండి సన్నధాన్యానికి కనీసం మిల్లు కూడా ఎలాట్ కాలేదు. ప్రభుత్వం గానీ అధికారులు గానీ వెంటనే రైతుల వద్ద ఉన్న పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల BRS పార్టీ నాయకులు శనగపాటి మెహరమణి మాజీ ఎంపిటిసి, తాండ్ర రాంబాబు, బండి కొమురయ్య, శనగపాటి సీతారాములు, పుష్పాల చంద్రరావు, దేవ బత్తిని చిట్టిబాబు, గంగవరపు సుధాకర్, పుష్పాల సాయి, బొర్రా సుధాకర్, సున్నం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ITC కాంట్రాక్టు కార్మికుల రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపిన పినపాక ఎమ్మెల్యే పాయం

**దశ, బూర్గంపాడ్:** ITC PSPD సారపాక వద్ద 14వ కార్మిక వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని ITC కాంట్రాక్ట్ కార్మిక JAC ఆధ్వర్యంలో తలపెట్టిన రిలే నిరాహార దీక్షకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మద్దతు తెలియజేశారు. సోమవారం దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావంగా దీక్షలో పాల్గొని కార్మికుల యొక్క న్యాయబద్ధమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని, ఆ దిశగా కంపెనీ HR ప్రతినిధులతో మాట్లాడతానని కార్మికల కష్టాలకు భరోసాగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ITC INTUC నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్మిక సమస్యలు పరిష్కరించడంలో విఫలం

- యాజమాన్యాలు, ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందాయి
- సింగరేణి కాలరీస్ వర్కర్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్



**దశ, మణుగూరు:** రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం, ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందని సింగరేణి కాలరీస్ వర్కర్ యూనియన్ జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ ఆరోపించారు. సోమవారం మణుగూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తరపున పరిష్కారం చేయాలని కోరుతున్నామని అని తెలిపారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఈనెల ఆఖరిలోపు పరిష్కారం చేయకపోతే సమ్మెకు కార్మిక వర్గాన్ని సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం చర్చలకు పిలుస్తూ వాయిదాలు పెడుతుందన్నారు. సింగరేణి కార్మికుల ఆరు డిమాండ్ల పై హామీ ఇచ్చిన ప్రభుత్వం చర్చలకు పిలుస్తామని చెప్తున్నా కార్మికుల పిల్లలు కార్మికులకు వయసు దాటిపోతుందన్నారు. అన్ని కార్మిక సంఘాలతో మాట్లాడుతున్నామన్నారు. కార్మిక వర్గ సమస్యలు సమ్మె ద్వారానే పరిష్కారం జరగనున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తు చేస్తుందని ఆయన తెలిపారు.

# ప్రతిభ చాటిన అమూల్యకు పాఠశాల ఉపాధ్యాయుల ఘన సన్మానం

- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా గురుకుల పాఠశాలల విద్యార్థులు
- ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో అత్యుత్తమ ప్రతిభను చాటిన అమూల్య



**దశ, పినపాక:** గత కొద్ది రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 544 మార్కులు సాధించిన పాల్వంచ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని అమూల్యకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పదవ తరగతి ఫలితాల్లో TGSWR బాలికల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదివిన గుమాసు అమూల్యని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మైథిలి మాట్లాడుతూ అమూల్య కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని, ఆమె సాధించిన విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతో దోహద పడిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ అమూల్య ఎప్పటికప్పుడు చదువుపై దృష్టి సారించి క్రమశిక్షణతో ముందుకు సాగిందని, ఏకాగ్రత, నిరంతర సాధన, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో సాధ్యమైందని, ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మైథిలి, ఉపాధ్యాయులు, శోభ, కవిత, మేరీ, మంగ, ప్రీతి, సిబ్బంది, పాల్గొని అమూల్యను అభినందించారు. ఆమెకు శాలువా కప్పి, స్మారక చిహ్నం అందజేసి సన్మానించారు.

# ఏడూళ్లబయ్యారంలో నూతన బస్సు సర్వీసు ప్రారంభం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభోత్సవం



**దశ, పినపాక:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం గ్రామంలో బయ్యారం, పాతరెడ్డిపాలెం, వెంకట్రావుపేట, చింతల బయ్యారం, జగ్గారం గ్రామాల ప్రజల రవాణా సౌకర్యార్థం నూతన బస్సు సర్వీసును సోమవారం పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రవాణా సౌకర్యాలు కీలకమని, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు సులభంగా ప్రయాణించేందుకు ఈ బస్సు సర్వీసు ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మణుగూరులో BJP శ్రేణులు సంబరాలు



**దశ, మణుగూరు:** పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి, అస్సాం రాష్ట్రాలలో BJP గెలిచిన నేపథ్యంలో మణుగూరులో బిజెపి శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. పినపాక నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోడియం బాలరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి రంగులు పూసుకొని విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో BJP నియోజకవర్గ నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి, పున్నం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.